


T/AP/2024/0929/688/1180

# INB TIMES

తెలుగు దినపత్రిక Telugu Daily News Paper




ప్రచురణ: , తెలంగాణ సంపుటి : 03 సంచిక : 35 ఎడిటర్ : జి.రాజేష్ బుధవారం 29 ఏప్రిల్ 2026 పేజీలు : 6 వెల రూ. 4.00



## గూగుల్ తో మారనున్న విశాఖ ముఖచిత్రం

2లో

సరికొత్త చరిత్రకు నాంది పలికాం

గూగుల్ సెటంర్ కార్యక్రమంలో లోకేశ్ద



## సింగరేణిని పదేళ్లలో దోచేశారు

- ఎటిఎంలా వాడుకుని వదిలేశారు
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాళా తయించారు
- కెసిఆర్ తీరుపై మండిపడ్డ మంత్రి వివేక్


2లో



## ఆక్వాకల్చర్‌కు అండగా కూటమి ప్రభుత్వం

- డీజిల్ సరఫరాలో ఎటువంటి అంతరాయం ఉండదు
- జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు నిరంతర పర్యవేక్షణ
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

# దేశానికే గ్రోత్ ఇంజిన్‌గా
# విశాఖ గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్




- ఉత్తరాంధ్ర నుంచి వలసలు కాదు... ఇకపై ఉత్తరాంధ్రకే వలసలు.
- స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌కు గూగుల్ క్లౌడ్ సహకారం
- గూగుల్ రాకకు లోకేష్ చొరవ చూపారు... ప్రధాని సహకరించారు
- పెట్టుబడుల్లోనే కాదు... ప్రాజెక్టుల గ్రౌండింగులోనూ ఏపీనే నెంబర్-1
- గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

**దేశానికి ఎపి డేటా గేట్‌వేగా నిలుస్తుంది**

**గ్రోత్ ఇంజిన్‌గా మారనున్న గూగుల్**

**2028 నాటికి గూగుల్ సెంటర్ పూర్తి**

**ఎంఓయూలతోనే కాదు..వాటిని ముందుకు తీసుకెళ్తున్నాం**

మిగతా 2లో

విశాఖపట్నం,**ఐఎన్‌బిటైమ్స్** సెర్చ్ ఇంజిన్‌గా మొదలైన గూగుల్.. విశాఖలో ఏర్పాటు చేయబోతున్న సెంటర్ ద్వారా దేశానికే గ్రోత్ ఇంజిన్ కాబోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. టెక్నాలజీ రంగంలో ఏపీలో కొత్త శకానికి శ్రీకారం చుడుతున్న రోజుగా 2026 ఏప్రిల్ 28వ తేదీ గుర్తుండిపోతుందని చెప్పారు. గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్ ఏర్పాటుకు మంగళవారం విశాఖపట్నంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, గూగుల్ గ్లోబల్ ఇన్ ఫ్రా, క్లౌడ్ వైస్ ప్రెసిడెండ్ బికాస్ కోలే శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, హైదరాబాద్ లోని యూఎస్ కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్, బీజేపీ ఏపీ చీఫ్ పీవీఎన్ మాధవ్, భారతీ ఎంటర్ ప్రైజెస్ వైస్ చైర్మన్ రాకేష్ మిట్టల్, అదానీ గ్రూప్ చైర్ పర్సన్ జీత్ అదానీ, గూగుల్ ఇండియా ప్రతినిధి ప్రీతి లొబానా పాల్గొన్నారు. అదానీ కనెక్స్, ఎయిర్ టెల్ నెక్స్ ట్రా భాగస్వామ్యంతో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో క్లౌడ్ డేటా



# గూగుల్ ..ఎపికి గేమ్ ఛేంజర్

- పూడి శ్రీహరికి సుప్రీంలో చుక్కెదురు
- ముందస్తు బెయిల్ నిరాకరించిన కోర్టు

న్యూఢిల్లీ,ఐఎన్‌బిటైమ్స్

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఫొటోల మార్ఫింగ్ కేసులో మాజీ సీఎం జగన్ సీపీఆర్‌వోగా పని చేసిన పూడి శ్రీహరికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు, మధ్యంతర ఉపశమనం కలిగించేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. ఈ కేసులో పూడి శ్రీహరిని రిమాండ్‌కు అప్పగించాలంటూ గతంలో పోలీసులు కుప్పం ట్రయల్

- మిగతా 2లో

## ప్రపంచానికి సవాల్‌గా మారిన ఉగ్రవాదం

ఉగ్రవాదానికి ఊతమిచ్చే దేశాలను తిప్పికొట్టాలి

షాంఘై సహకార రక్షణ మంత్రుల సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్






# రాబోయే రెండేళ్లలో 11 కీలక ప్రాజెక్టులు పూర్తి

- అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసిపి విమర్శలు
- గూగుల్‌కు శంకుస్థాపన వేళ విపరీత ప్రచారాలు
- తమ పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వారే విమర్శలా
- వైసిపి తీరుపై మండిపడ్డ మంత్రి పార్థసారథి
- సాగులోకి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు
- మంత్రి నిమ్మల రామానాయుడు

మచిలీపట్నం,**ఐఎన్‌బిటైమ్స్**పెట్రోల్, డీజిల్ సమస్యపై వైసీపీ భయాందోళన పరిస్థితులు సృష్టిస్తోందని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కె.పార్థసారథి మండిపడ్డారు. మధ్యాహ్నం మూడు గంటలకల్లా రాష్ట్రంలో కొరత ఉన్న 75 శాతం బంకుల్లో ఆయిల్ సరఫరా చేశామన్నారు. బుధవారానికి పరిస్థితి పూర్తిగా అదుపులోకి వస్తుందని చెప్పారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ సమస్యలపై కృష్ణా జిల్లా మొవ్వ మండలం కారకంపాడులో మంత్రి కొలుసు పార్థసారథి స్పందించారు. అంతర్జాతీయ గూగుల్ సంస్థ విశాఖపట్నంలో శంకుస్థాపన జరుగుతున్న వేళ.. అది చూసి ఓర్వలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు వైసీపీ శాయశక్తులా కృషి చేస్తోందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏం పరిశ్రమలు తెస్తున్నారంటూ వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారని మంత్రి పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి రూ. 9




INB TIMES
తెలుగు దినపత్రిక
Telugu Daily News Paper
బుధవారం 29- 04- 2026

# దేశానికే గ్రోత్ ఇంజిన్‌గా విశాఖ గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్

సెంటర్ ను గూగుల్ ఏర్పాటు చేస్తోంది. 1 గిగావాట్ హైపర్ స్కేల్ ఏఐ డేటా సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నారు. తర్లువాడ, రాంబిల్లి, అడవివరం ప్రాంతాల్లో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు 601 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. శంకుస్థాపన కార్యక్రమానికి ముందు గూగుల్ ఎక్స్ పీరియెన్స్ జోన్‌ను సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ఏపీ చరిత్రలో కొత్త టెక్ శకానికి శ్రీకారం చుడుతున్న రోజు ఇది. గూగుల్ రాక విశాఖకే కాదు ఏపికి ఓ గేమ్ చేంజర్. 30 ఏళ్ల క్రితం సైబరాబాద్ నగరాన్ని ఐటీ సిటీగా నిర్మాణం చేస్తే సంపద సృష్టికి కేంద్ర అయ్యింది. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో భారత చరిత్రలో 2026 ఏప్రిల్ 28వ తేదీ శాశ్వతంగా నిలిచిపోతుంది. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో టెక్నాలజీ రంగంలో ఏపీ తలెత్తుకుని నిలబడుతుంది. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఇది. దేశానికి ఏఐ డేటా గేట్ వేగా ఏపీ నిలుస్తుంది. సెర్చ్ ఇంజన్‌గా మొదలైన గూగుల్ సంస్థ. భారత్ గ్రోత్ ఇంజన్‌గా మారుతుంది. ప్రతీ ఒక్కరూ గూగుల్‌లో సెర్చ్ చేస్తే గూగుల్ ఏపీని సెలెక్ట్ చేసుకుంది”అని ముఖ్యమంత్రి చెప్పారు.

**సీఎంఓ సెక్రటరీగా గూగుల్ ఏఐ అసిస్టెంట్..**

ఏపీ ప్రభుత్వం అందిస్తున్న స్పీడ్ ఆఫ్ గవర్నెన్సుకు గూగుల్ ఏఐ డేటా సెంటర్ నుంచి కూడా సహకారం తీసుకుంటాం. సీఎంఓలోని నలుగురు కార్యదర్శులతో పాటు నాకు కొత్తగా ఏఐ అసిస్టెంట్ కూడా సుపరి పాలన అందించేందుకు సహకారం అందిస్తుంది. గూగుల్ రావటంతో విశాఖలోని యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు వస్తాయి. ఉత్తరాంధ్ర అంటే గతంలో వలసలు, వెనకబాటు తనం, నిరుద్యోగం కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. ఇతర ప్రాంతాల నుంచి ఉత్తరాంధ్రకే వలస వస్తారు. ట్యాలెంట్ మైగ్రేషన్ ముగిసింది. విశాఖ ఇకపై టాలెంట్‌కు డెస్టినీగా నిలవనుంది. విశాఖకు గూగుల్ సెంటరును తీసుకురావడంలో లోకేష్ చొరవను ప్రశంసిస్తున్నాను. లోకేష్ తొలిసారి గూగుల్ సెంటర్ సందర్శించి నప్పుడు విశాఖకు గూగుల్ వస్తుందని ఎవ్వరూ ఊహించలేదు. రాష్ట్రానికి గూగుల్ పెట్టుబడులు పెట్టేందుకు సహకరించాలని కోరారు. గూగుల్ పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తే పూర్తిగా సహకరిస్తామని ప్రధాని మోదీ చెప్పారు. చెప్పినట్టుగానే సహకరించారు. లోకేష్ చొరవ, ప్రధాని సహకారంతో విశాఖలో గూగుల్ ప్రాజెక్ట్ సాకారమైంది. ప్రతిష్టాత్మక అదానీ గ్రూప్, ఎయిర్ టెల్ లాంటి దిగ్గజ సంస్థలు ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేస్తాయి. 2028 సెప్టెంబరు నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి చేసి ప్రారంభించాలని కోరుతున్నాను. ప్రాజెక్టు సకాలంలో పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుంది. ఈ ప్రాంతానికి నీటి సమస్య లేదు.




60 రోజుల్లోనే గోదావరి నీరు విశాఖకు తీసుకువస్తామని సీఎం భరోసా ఇచ్చారు.

**విశాఖకు మరిన్ని హంగులు...**

ఇప్పుడు విశాఖ గ్లోబల్ సిటీ. గ్లోబల్ సిటీగా మారిన విశాఖకు మరిన్ని హంగులు రాబోతున్నాయి. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పినట్టు విశాఖ శరవేగంగా అభివృద్ధి చెందుతుంది. 2028 నాటికి ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ నుంచి కూడా తొలి షిప్ మెంట్ ఎగుమతి అవుతుంది. రెన్యూ పవర్ ద్వారా ఇంగాట్ సోలార్ వేఫర్స్ ఉత్పత్తి కూడా మొదలవుతుంది. అనకాపల్లి జిల్లా మరో రంగారెడ్డి జిల్లాగా తయారై అభివృద్ధికి కేంద్రం అవుతుంది. ఇక బులెట్ ట్రైన్ ప్రాజెక్టుతో రాష్ట్రంలోని వివిధ రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నాం. వచ్చే నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టులు సాకారమయ్యేలా చూడాలని కోరుతున్నాను.

# రాబోయే రెండేళ్లలో 11 కీలక ప్రాజెక్టులు పూర్తి

లక్షల కోట్ల పెట్టుబడులతో పాటు పలు పరిశ్రమలకు శంకుస్థాపనలు జరిగాయని.. ఇవన్నీ కనిపించడం లేదా? అంటూ వైసీపీ నేతలకు ఈ సందర్భంగా మంత్రి చురకలంటించారు. దేశంలో 25 శాతం పెట్టుబడులు మనరే వస్తున్నాయని వివరించారు. 2019-24లో ఎంత మంది పారిశ్రామికవేత్తలు రాష్ట్రం నుంచి పారిపోయారో మీరు మర్చిపోయారా? అంటూ వైసీపీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ప్రతిపక్షమే ఒక పెద్ద దౌర్భాగ్యంగా తయారైందని మండిపడ్డారు. వారికి చట్ట సభల్లో ప్రశ్నించే ధైర్యం లేదన్నారు. వైసీపీ కావాలనే పానిక్ సిట్యువేషన్ సృష్టిస్తోందని ఆరోపించారు. దీంతో ప్రజలు భయపడి పెట్రోల్, డీజిల్ అధికంగా కొనుగోలు చేస్తున్నారన్నారు. పెట్రోల్, డీజిల్ సమస్యపై సీఎం చంద్రబాబు నాయుడు రోజూ సమీక్షిస్తున్నారని మంత్రి పార్థసారథి గుర్తు చేశారు. రైతులకు 6 నెలల్లో ఇవ్వలేని నగదును తాము 48 గంటల్లో ఇచ్చామని ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి గుర్తు చేశారు. మొక్కజొన్న రైతుల సమస్యలపై కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. పొగాకు, కోకో, మామిడి రైతులకు నష్టం రాకుండా మద్దతు ధర చెల్లిస్తున్నామన్నారు. ధరల స్థిరీకరణకు రూ. 800 కోట్లు చెల్లించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. రైతాంగ వ్యవస్థలను చిన్నాభిన్నం చేసి.. ప్రస్తుతం మొసలి కన్నీరు కారుస్తున్నారంటూ వైసీపీ నేతల వైఖరిని మంత్రి పార్థసారథి ఎండగట్టారు. ప్రగల్భాలు మాని.. చిత్తశుద్ధి ఉంటే వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియజేయాలని వైసీపీ నేతలకు మంత్రి పార్థసారథి సూచించారు.

## సింగరేణిని పదేళ్లలో దోచేశారు

మంచిర్యాల,ఏప్రిల్28( గత పదేళ్లలో సింగరేణి సంస్థను కేవలం ఒక ఏటీఎంలా వాడుకున్నారే తప్ప, కార్మికుల శ్రేయస్సును పట్టించుకోలేదని బిఆర్ఎస్ పాలకులపై మంత్రి వివేక్ మండిపడ్డారు. కొత్త గనుల కేటాయింపులో బీఆర్ఎస్ వైఫల్యం చెందిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సింగరేణిని గాడిన పెడుతున్నామని.. నేరుగా వేలంలో పాల్గొని కొత్త బొగ్గు గనులను దక్కించు కుంటున్నామని తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామి బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌పై నిప్పులు చెరిగారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టడమే కాకుండా, సింగరేణిని ఏటీఎంలా వాడుకున్నారని ధ్వజమెత్తారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. రూ. 60 వేల కోట్ల అప్పుగా ఉన్న తెలంగాణను.. 8 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని వివేక్ విమర్శించారు. ఇందులో భాగంగానే రామకృష్ణ పూర్ ఓపెన్ కాస్ట్ ఫేజ్-2 మైన్ మంజూరైన విషయాన్ని గుర్తుచేశారు. నాడు సింగరేణికి రావాల్సిన 25 వేల కోట్ల బకాయిలపై నోరు మెదపని కార్మిక సంఘాలు.. నేడు నెలకు 10 కోట్లు ఖర్చు చేస్తూ సోషల్ మీడియాలో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మంత్రి మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఒక అట్టర్ ఎ÷-లాప్ అని.. అందులో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాల్సిన బాధ్యత కేంద్రానిదేనని స్పష్టం చేశారు. గతంలో నడ్డా, అమిత్ షా వంటి వారు అవినీతి జరిగిందని ఆరోపించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు.

## ఆక్వాకల్చర్‌కు అండగా కూటమి ప్రభుత్వం

అమరావతి, భీమోదయం: ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వాకల్చర్ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2,34,617 హెక్టార్లలో ఆక్వాకల్చర్ సాగు జరుగుతోందని, అందులో 1,21,829 హెక్టార్లలో చేపల పెంపకం, 1,12,788 హెక్టార్లలో ఉప్పునీటి సాగు జరుగుతోందని పేర్కొన్నారు. శ్రింప్, సీ బాస్ వంటి వాణిజ్య పంటలు సాగు చేస్తున్న సుమారు 1.2 లక్షల హెక్టార్లకు 24 గంటల నిరంతర విద్యుత్ అవసరం ఉందని మంత్రి తెలిపారు. విద్యుత్ అంతరాయం ఉన్న సమయంలో రైతులు డీజిల్ జనరేటర్లపై ఆధారపడుతున్నారని చెప్పారు. ప్రస్తుతం రోజుకు సగటున 2 గంటల విద్యుత్ కోత ఉన్నట్లు అంచనా వేస్తూ, ఒక హెక్టారుకు రోజుకు సుమారు 5 లీటర్ల డీజిల్ అవసరం అవుతోందని వివరించారు. వారానికి ఒక హెక్టారుకు 40 లీటర్ల డీజిల్ అవసరం కాగా, మొత్తం 1.2 లక్షల హెక్టార్లకు వారానికి సుమారు 5000 కిలోలీటర్ల డీజిల్ అవసరం ఉంటుందని తెలిపారు.

**డీజిల్ సరఫరా పర్యవేక్షణలో కట్టుదిట్టమైన చర్యలు..**

ఆక్వాకల్చర్ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా డీజిల్ సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. జిల్లాల వారీగా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు ప్రత్యేకంగా పరిస్థితిని సమీక్షిస్తూ, డీజిల్ అందుబాటును పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. జిల్లా మత్స్యశాఖ అధికారుల సహకారంతో ప్రతి ప్రాంతంలో సమన్వయం కొనసాగుతోందని చెప్పారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ వారి పక్షాన నిలబడి, అవసరమైన మద్దతు అందిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఆక్వాకల్చర్ రంగ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

## గూగుల్ తో మారనున్న విశాఖ ముఖచిత్రం

విశాఖపట్నం,ఏప్రిల్ 28 డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యశాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీలో ప్రయోజనాలు చూపిస్తున్నామని పేర్కొన్నారు. మంగళవారం తర్లువాడలో రూ. 1.35 లక్షల కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు సీఎం చంద్రబాబు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో గూగుల్ క్లౌడ్ సంస్థ ప్రతినిధులు, కేంద్రమంత్రులు అశ్విని వైష్ణవ్, కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాసవర్మ, హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ డేటా సెంటర్‌కు తర్లువాడ, రాంబిల్లి, అడవివరంలో 600 ఎకరాలను ఏపీ సర్కార్ కేటాయించింది. ఈ కార్యక్రమంలో పాల్గొని మంత్రి లోకేశ్ మాట్లాడారు. విశాఖ అంటే గూగుల్ అని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు ఒకలెక్క.. ఇక నుంచి మరో లెక్క అని చెప్పుకొచ్చారు. ఇవాళ్టి నుంచి విశాఖ ముఖచిత్రం మారబోతోందని తెలిపారు. సరికొత్త చరిత్రకు ఇవాళ పునాదిగా మారిందని వెల్లడించారు. ఇకపై డేటా ఏఐ హబ్‌గా విశాఖపట్నం మారుతోందని వివరించారు. పెట్టుబడులతో ఏపీ కొత్త చరిత్ర సృష్టిస్తోందని ఉద్ఘాటించారు.

# గూగుల్ ..ఎపికి గేమ్ ఛేంజర్

కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం అందుకు అంగీకరించలేదు. దీంతో పోలీసులు హైకోర్టును ఆశ్రయించగా.. కుప్పం కోర్టు ఆదేశాలను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ.. విచారణకు సహకరించాలని పూడి శ్రీహరిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం కుప్పం కోర్టు ఆదేశాలను తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు నిరాకరించింది.

## సిసి కెమరాలను సైతం హ్యాక్ చేస్తున్నారు

తీసుకొచ్చి తమపై నిఘా పెడుతున్నారన్నారు. 'అలాంటి అధికారులు జాగ్రత్త.. మీరు రిటైర్డ్ అయినా మిమ్మల్ని వదలం' అని హెచ్చరించారు. మన్నే క్రిశాంక్‌తో పాటు ఏడుగురిపై అక్రమ కేసు పెట్టారని మాజీ మంత్రి మండిపడ్డారు. ప్రశ్నించే వారిపై కాంగ్రెస్ అక్రమ కేసులు పెడుతోందని ఆరోపించారు. రైతులు, రాష్ట్ర ప్రజల పట్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. ఎవరు మాట్లాడితే వాళ్లపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీపై అక్రమ పోస్టులు పెడుతున్నారని పోలీసులకు క్రిశాంక్ ఫిర్యాదు చేశారని తెలిపారు.
కాంగ్రెస్ వాళ్లపై కేసులు పెట్టాల్సింది పోయి ఫిర్యాదు చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు పెట్టారని మండిపడ్డారు. నాన్ బెయిలబుల్ కేసు ఎలా పెడతారని ప్రశ్నించారు. బెయిల్ ఇవ్వాల్సిన కేసును పాత కేసులు చూపెట్టి జైల్లో
వేశారని ఆరోపించారు. ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తే కేసు పెడతారా అని మాజీ మంత్రి హరీశ్ రావు నిలదీశారు.

## చర్లపల్లి స్టేషన్ వద్ద భూమి కేటాయించండి

### సిఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి లేఖ

హైదరాబాద్,ఏప్రిల్28 ఆధునీకరించిన చర్లపల్లి రైల్వే స్టేషన్ వద్ద సౌకర్యాల కోసం అవసరమైన భూ కేటాయింపులు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ దగ్గర రోడ్లు, పార్కింగ్ కోసం భూమి, సికింద్రాబాద్ స్టేషన్ రోడ్డు విస్తరణ గురించి లేఖలో ప్రస్తావించారు. చర్లపల్లి స్టేషన్ దగ్గర రోడ్లు ఇరుకుగా ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. వాటిని విస్తరించాలని కోరారు. పార్కింగ్ కోసం స్టేషన్ దగ్గర అదనంగా 5 ఎకరాల భూమి కావాలన్నారు. అలాగే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద కూడా రోడ్లు ఇరుకుగా ఉన్నాయని.. విస్తరణ పనులు త్వరగా పూర్తి
చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం స్వయంగా వీటిపై దృష్టి సారించాలని కోరారు.

## పార్లమెంటులో ఏం జరుగుతుందో తెలుసుకో

### కెసిఆర్‌కు ఎంపి మల్లు రవి చురకలు



హైదరాబాద్,ఏప్రిల్28 పార్లమెంటులో ఏం జరుగుతుందో తెలుసుకుని మాట్లాడితే బాగుండేదని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌పై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి మరోసారి మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్‌లో మల్లు రవి విలేకర్లతో మాట్లాడుతూ.. ఫాం హౌస్‌లో ఉండే కేసీఆర్‌కు పార్లమెంట్‌లో ఏం జరుగుతుందో తెలియనట్లు ఉందన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ కేసీఆర్‌కు ఆయన హితవు పలికారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య క్షమాపణలు చెప్పాలని తాము వెంటనే పార్లమెంట్‌లో డిమాండ్ చేశామని ఈ సందర్భంగా మల్లు రవి గుర్తు చేశారు. అలాగే పార్లమెంట్ బయట కూడా కాంగ్రెస్ ఎంపిలు ఆందోళన చేశారని అన్నారు. ఇవన్నీ బిఆర్ఎస్ నేతలకు తెలియవా అన్నారు. పార్లమెంట్‌లో తేజస్వీ వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించిందన్నారు. కాంగ్రెస్ నేతలపై కేసీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన సూచించారు.

## ప్రపంచానికి సవాల్‌గా మారిన ఉగ్రవాదం



న్యూఢిల్లీ,ఏప్రిల్28

ఉగ్రవాదమే ప్రపంచానికి ప్రధాన ముప్పుగా మారిందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. తీవ్రవాదం, ఉగ్రవాదంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నామని చెప్పారు. ఉగ్రవాదం పై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలు అందుకు తగిన పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. కిర్గిస్థాన్ లో జరిగిన షాంఘై సహకార సంస్థ రక్షణ మంత్రుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గత ఏడాది జమ్ముకశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి గురించి రాజ్‌నాథ్ సింగ్ ప్రస్తావించారు. పవాల్గామ్ ఉగ్రదాడి ఘటన యావత్ మానవాళిని కుదిపేసిందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆ దాడి అనంతరం 'ఆపరేషన్ సింధూర్ చేపట్టి ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా తప్పించుకోలేరని భారత్ నిరూపించిందని తెలిపారు. ఈ సందర్భంగా పాకిస్థాన్ పేరు ప్రస్తావించకుండా ప్రభుత్వ మద్దతుతో జరిగే సీమాంతర ఉగ్రదాడులను అస్సలు విస్మరించకూడదని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలకు తావులేదని అన్నారు. ఉగ్రవాదులకు సాయపడుతూ ఆశ్రయం కల్పించేవారిపై చర్యలు తీసుకోవడంలో ఎస్‌సీవో వెనకాడకూడదని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షోభం గురించి కూడా ఆయన మాట్లాడారు. గత కొన్నేళ్లుగా జరిగిన వరుస ఘర్షణల్లో అనేకమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, భారీ ఆస్తి నష్టం కూడా వాటిల్లిందని చెప్పారు. ఉగ్రవాద బెదిరింపులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఈ క్రమంలో ఉద్రిక్తతల పరిష్కారానికి దౌత్య మార్గాలను అనుసరించాలన్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్



భాష్యకార్ల సన్నిధి, యోగా నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో భారత ఉపరాష్ట్రపతికి పండితులు వేదాశీర్వచనం చేయగా.. తితిదే ఛైర్మన్, ఈవో స్వామి వారి చిత్ర పటాన్ని, తీర్థప్రసాదాలను అందించారు. సోమవారం విశాఖ ఆంధ్రావర్సిటీ శతాబ్ది ఉత్సవాల్లో ఉపరాష్ట్రపతి పాల్గొన్నారు. అక్కడి నుంచి నేరుగా ఇక్కడికి చేరుకున్నారు. ఆయనకు స్థానిక నేతలు, అధికారులు స్వాగతం పలికారు.

# భయపడడానికి టెస్ట్ ట్యూబ్ బేబీలేవరులేరిక్కిడ..?

- బీరు బాటిల్స్ వేసి బెదరించాలని చూస్తారా..?
- పిన్నెల్లి సోదర్లకు మగతనం ఉంటే చర్చకు రండి..!
- సైకో మూకలకు కచ్చితంగా బుద్ధి చెప్తాం
- మాజీ ఎమ్మెల్యేకు జూలకంటి మాస్ వార్నింగ్

ఐ ఎన్ బి టైమ్స్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28: మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గా తనను ప్రకటించిన రోజునే తాను అన్నింటికి సిద్ధపడే ఉన్నానని, భయపడడానికి తానేం టెస్ట్ ట్యూబ్ బేబీని కాదని మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి తనదైనశైలిలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాస్ వార్నింగ్ ఇచ్చారు.మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో రెంటచింతల మండలం ,పశర్లపాడు గ్రామంలో తన కాన్వాయిపై జరిగిన బీరు బాటిల్ దాడిపై మీడియా సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి,ఆయన సోదరుడుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో పిన్నెల్లి లాంటి గుంటనక్కలను ఎంతో మందిని చూశానని,దమ్ము,దైర్యం ఉంటే మాచర్ల సెంటర్ లో ఒక్కడినే నిలబడతా!వచ్చి టచ్ చేసి చూడండి అంటూ సవాల్ విసిరారు.శాసన సభ్యుడిపై అకతాయిలెవరు దాడి చేయరని,పథకం ప్రకారం జరిగిన దాడి అని చెప్పారే. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని తెల్చి చెప్పారు.మగతనం ఉంటే మాచర్ల అభివృద్ధిపై చర్చకు సిద్దమా రామకృష్ణారెడ్డి అంటూ ప్రశ్నించారు. టీడీపీ నాయకులు,కార్యకర్తలపై దాడి చేస్తే,వాటి పరిణా మాలు వేరే స్థాయిలో ఉంటాయని హెచ్చరించారు.

**పిన్నెల్లి సోదర్లకు మగతనం ఉంటే చర్చకు రండి..!**

పిన్నెల్లి సోదర్లకు మగతనం ఉంటే నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిపై చర్చకు రావాలని ఎమ్మెల్యే జూలకంటి సవాల్ విసిరారు. పరాన్నజీవులుగా మారి ప్రజలను దోచుకుని వేల కోట్ల రూపాయలు పోగేసుకున్నారని ఆరోపించారు.పచ్చని పల్లెల్లో చిచ్చుపెట్టేందుకు రాజకీయ కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక దాడులకు తెగపడుతున్నారని విమర్శిం చారు.ప్రజల సొమ్ము అక్రమంగా దోచుకుని,విలా సవంతంగా జీవించాలని తనకు లేదని,పిన్నెల్లి సోదర్లు దోచకున్న ప్రతి రూపాయలో ప్రజల రక్తం పిండి కూడగట్టుకున్నారన్నారు.ఒకవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు,ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు నియో జకవర్గాన్ని తాగు,సాగు నీటి ప్రాజెక్టులను నిర్మించి, అన్నీ విధాలుగా అభివృద్ధి చేయాలని కృషి చేస్తుంటే,ఈ ప్రాంతాన్ని రక్తసిక్తం చేయాలని పిన్నెల్లి రాక్షస మూక ప్రయత్నిస్తోందని విచారం వ్యక్తం చేశారు.

**సైకో మూకలకు కచ్చితంగా బుద్ధి చెప్తాం..!**

కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, వస్తున్న పెట్టుబడులు, అందిస్తున్న సంక్షేమాన్ని చూసి ప్యాలెస్ ఉన్న సైకో జగన్ పిచ్చి పీక్ స్టేజీకి చేరుతోందని



ఎమ్మెల్యే జూలకంటి ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో రప్పా రప్పా అంటూ రెచ్చిపోతున్న సైకో మూకలన్నింటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో బుద్ది చెప్తారన్నారు.దేశ వ్యాప్తంగా వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం వాటా ఏపీ వస్తున్నాయంటే అది చంద్రబాబు పట్ల కంపెనీలకు ఉన్న నమ్మకమని హర్షం వ్యక్తం చేశారు. యువత ఉపాధే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నేడు కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని ధీమా వ్యక్తం చేశారు.

# ఇబ్రహీంపట్నంలో హెల్మెట్ అవేర్‌నెస్ రింగ్ సెంటర్‌లో పోలీసుల కౌన్సెలింగ్



ఐ ఎన్ బి టైమ్స్ ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 28: రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధారణపై ఇబ్రహీంపట్నం పోలీసులు మంగళవారం హెల్మెట్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు.సీఐ కె. కృష్ణ,ఆర్ఎస్ఐ ఎం.శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ వద్ద వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై కౌన్సెలింగ్ ఇచ్చారు. "హెల్మెట్ పెట్టుకుంటేనే ప్రాణ రక్షణ" అనే నినాదంతో పోస్టర్లు,బ్యానర్లు ప్రదర్శిస్తూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.ఈ సందర్భంగా ఆర్ ఐ కృష్ణ మాట్లాడుతూ, యువత రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని,హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా తలకు గాయాలై ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరిస్తే 80 శాతం ప్రాణాలు కాపాడ...

# గ్రంధాలయం నందు వేసవి శిక్షణ శిబిరం వినియోగించుకోవాలి



ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ ఏప్రిల్ 28:
నందిగామ శాఖ గ్రంథాలయం నందు వేసవి శిక్షణ శిబిరం ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు నిర్వహించు వేసవి శిక్షణ శిబిరం ఈరోజు ఉదయం నందిగామ గ్రంథాలయం నందు ప్రారంభించడం అయినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ లెక్చరర్ కొత్త భాను ప్రసాద్, రిటైర్డ్ డిప్యూటీ తాసిల్దార్ అప్పారావు గ్రంథాలయ సంస్థ మాజీ నెంబరు కోటేశ్వరరావు, ఎన్టీఆర్ ఫ్యాన్స్ సంగం అధ్యక్షుడు వడ్డెల్లి సాంబశివరావు, రిటైర్డ్ జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ఆతుకూరు ఆంజనేయులు, ఉపాధ్యాయుడు బ్రహ్మం, డ్రాయింగ్ మాస్టర్ సర్వేశ్వరరావు, గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసినారు అనంతరం సరస్వతి దేవి చిత్రపటానికి, గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలో వేయటం అయినది, కొత్త భాను ప్రసాద్ మాట్లాడుతూ వేసవివిజ్ఞాన శిబిరం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని గ్రంథాలయంలో పుస్తక పఠనం చేయటం డ్రాయింగ్ నేర్చుకోవడం చదరంగం ఆడటం వలన,యోగా చేయటం వల్ల మీలో సృజనాత్మకత, మానసిక ప్రశాంతత పెరుగుతుందని ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరినారు, గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్ర మాట్లాడుతూ ఈ 40 రోజులు నేర్పించే కోర్సులను విద్యార్థులకు వివరించారు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహిస్తామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విద్యార్థులను, వాలంటీర్లును కోరినారు. వడ్డెల్లి సాంబశివరావు నందిగామ గ్రంథాలయానికి ఎన్టీఆర్ సినీ ప్రస్థానం పుస్తకాన్ని బహుకరించినారు అందుకు గ్రంథాల అధికారి కృతజ్ఞతలు తెలియజేసినారు.

# రోడ్డు మీద రక్తపుటేరులు.. వాటర్ ట్యాంకర్ల మృత్యుఘోష

**-నిన్న హైదర్‌నగర్, నేడు నిజాంపేట్‌లో దారుణాలు**

**-జలమండలి నిర్లక్ష్యానికి 48 గంటల్లో ఇద్దరు బలి**



ఐ ఎన్ బి టైమ్స్ శేర్లింగంపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 28నగరంలో వాటర్ ట్యాంకర్ల అరాచకం పరాకాష్ఠకు చేరింది. జలమండలి, ట్రాఫిక్ విభాగాల నిర్లక్ష్యం నీడలో రోడ్లపై స్వైరవిహారం చేస్తున్న ట్యాంకర్లు 48 గంటల వ్యవధిలో ఇద్దరి నిండు ప్రాణాలను బలిగొన్నాయి. నిన్న హైదర్‌నగర్‌లో, నేడు నిజాంపేట్‌లో జరిగిన దారుణాలు స్థానికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి.

నిన్న: హైదర్‌నగర్‌లో మొదటి దారుణం నిన్న సాయంత్రం హైదర్‌నగర్ మెయిన్ రోడ్డులో అతివేగంగా దూసుకొచ్చిన ప్రైవేటు వాటర్ ట్యాంకర్, బైక్‌పై వెళ్తున్న లక్ష్మణ్(32) అనే యువకుడిని ఢీకొట్టింది. ట్యాంకర్ చక్రాల కింద పడిన అతడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. "హారన్ కొడుతూ పిచ్చెక్కినట్లు వచ్చి తొక్కేశాడు" అని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

నేడు: నిజాంపేట్‌లో రెండో దారుణం

నేడు ఉదయం నిజాంపేట్ ఎక్స్ రోడ్డులోని 'మే ఫీల్' రెస్టారెంట్ వద్ద మరో దుర్ఘటన చోటుచేసుకుంది. అదుపుతప్పిన వాటర్ ట్యాంకర్ రోడ్డు దాటుతున్న గుర్తుతెలియని వ్యక్తిని ఢీకొట్టి చక్రాల కింద నలిపేసింది. టన్నుల బరువున్న ట్యాంకర్ చక్రాలు తలపై నుంచి వెళ్లడంతో మెదడు చితికిపోయి, శరీరం నుజ్జునుజ్జయింది. రోడ్డంతా రక్తసిక్తం కావడంతో భయానక దృశ్యాన్ని చూసిన ప్రయాణికులు కేకలు వేస్తూ పరుగులు తీశారు.నిబంధనలు కేవలం కాగితాలకే

ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు భారీ వాహనాలు, ట్యాంకర్లు నగర రోడ్లపై తిరగరాదని నిబంధనలు స్పష్టంగా చెబుతున్నాయి. అయితే హైదర్‌నగర్, నిజాంపేట్, కూకట్‌పల్లి పరిధిలో రోజుకు 400కు పైగా ట్యాంకర్లు 24 గంటలూ యథేచ్ఛగా తిరుగుతున్నాయి. ఓవర్‌లోడ్, ఓవర్‌స్పీడ్, మద్యం తాగి డ్రైవింగ్ చేయడం పరిపాటిగా మారింది. వీటిని అడ్డుకోవాల్సిన జలమండలి 'మా పరిధి కాదు' అని, ట్రాఫిక్ పోలీసులు మామూళ్ల మత్తులో చూసీచూడనట్లు వదిలేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

భయం గుప్పిట్లో జనజీవనం

"నిన్న హైదర్‌నగర్, నేడు నిజాంపేట్.. రేపు ఎక్కడో? పిల్లల్ని స్కూల్‌కు పంపాలన్నా, కూరగాయలకు వెళ్లాలన్నా భయమే. ట్యాంకర్ హారన్ వినపడితే చాలు యమధర్మరాజు వస్తున్నాడేమో అని గుండె ఆగిపోతోంది" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఈ రెండు ప్రాంతాల్లోనే ట్యాంకర్ల ధాటికి ఐదుగురు మృతి చెందారు.పోలీసుల చర్యలు రెండు ఘటనలపై నిజాంపేట్, కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ట్యాంకర్లను సీజ్ చేసి డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

ప్రజల డిమాండ్ 1. ట్యాంకర్ల హంతక డ్రైవర్లపై హత్యా నేరం కింద కేసు నమోదు చేయాలి.

2. మృతుల కుటుంబాలకు జలమండలి, ట్యాంకర్ యజమానుల నుంచి రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలి.

3. రాత్రి 10 నుంచి ఉదయం 6 వరకు మాత్రమే ట్యాంకర్లకు అనుమతి ఇవ్వాలి.

4. ప్రతి ట్యాంకర్‌కు జీపీఎస్, స్పీడ్ గవర్నర్ తప్పనిసరి చేయాలి.

జలమండలి నిర్లక్ష్యపు బురదలో మరెన్ని ప్రాణాలు కొట్టుకుపోవాలి? యంత్రాంగం ఇప్పటికైనా కళ్లు తెరవకుంటే ప్రజాగ్రహం కట్టలు తెంచుకుంటుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# పేదలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



ఐ ఎన్ బి టైమ్స్ మైలవరం ఏప్రిల్ 28:పేదలకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన చెక్కులను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గారు మంగళవారం లబ్దిదారులకు అందజేశారు. రెడ్డిగూడెం మండల పరిషత్తు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు మాట్లాడుతూ రెడ్డిగూడెం మండలంలోని 15 మంది లబ్ధిదారులకు రూ.8,32,024లు మంజూరైనట్లు వెల్లడించారు. అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులలో ఉన్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ సాయంచేయుతనిస్తుందన్నారు. రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా సీఎంఆర్ఎఫ్ సాయాన్ని మంజూరు చేస్తున్నామ న్నారు. ఇప్పటివరకు మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా రూ.17 కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ సాయం మంజూరు చేశామన్నారు.పాతనాగులూరులో భోజనశాల ప్రారంభం.అనంతరం రెడ్డిగూడెం మండలంలోని పాతనాగులూరు గ్రామంలో నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి అనుసంధానంగా నిర్మించిన భోజనశాలను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు మంగళవారం ప్రారంభించారు. దీన్ని గ్రామాభివృద్ధి కోసం సమకూర్చిన నిధులతో స్థానిక నాయకులు నిర్మించారు. ప్రజల బహిరంగ ప్రజాప్రయోజనాల కోసం స్థానిక నాయకులు చేస్తున్న కృషిని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు గారు ప్రత్యేకంగా ప్రశంసించి, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


# జిల్లాలో సాధారణ స్థితికి పెట్రోల్, డీజిల్‌కు సరఫరా

**ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా పెట్రోల్ డీజిల్ సరఫరా పర్యవేక్షణ కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**




ఐ ఎన్ బి టైమ్స్ విజయవాడ ఏప్రిల్ 28:జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా పూర్తిగా సాధారణ స్థితికి చేరుకుందని ప్రస్తుతం ఎటువంటి కొరత లేకుండా ఇంధనం సమృద్ధిగా అందుబాటులో ఉందని వినియోగదారులు ఎటువంటి అందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ తెలిపారు. జిల్లాలో పెట్రోల్ డీజిల్ సరఫరా పై కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పర్యవేక్షణ నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం నిడమానూరులో హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్, ఐఓసిఎల్ బంకులను ఎనికెపాడులోని హెచ్‌పిసిఎల్ బంకును రామవరప్పాడులోని ఐఓసిఎల్ బంకులలో పెట్రోల్ డీజిల్ నిల్వలు సరఫరాలను పరిశీలించారు. జిల్లాలో ఇంధన సరఫరా పూర్తిగా నియంత్రణలో ఉందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం, ఆయిల్ కంపెనీలు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో సరఫరా వ్యవస్థను సమర్థంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇంధన సరఫరాపై ఎలాంటి సమస్యలు ఎదురైనా సంబంధిత అధికారులకు తెలియజేయాలని, ఇందుకోసం కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని వినియోగదారులకు ఇబ్బంది తలెత్తిన పక్షంలో 9154970454 నందు సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సూచించారు. ఆయిల్ బంకుల పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ వెంట విజయవాడ రూరల్ తహాశీల్దార్ బి. సుగుణ, రెవెన్యూ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కూకట్పల్లి రామాలయం వద్ద శ్రీ గరుడ, హనుమ మూర్తి స్థాపన మహోత్సవ



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 28 మంగళవారం నాడు రామాలయంలో శాంతి పాఠం, మూలమంత్ర హవనాలు, శ్రీ నరసింహ ఇష్టి, పూర్ణాహుతి కార్యక్రమాలు జరిగాయి.. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ శ్రీ గరుడ, హనుమ మూర్తుల స్థాపన మహోత్సవ కార్యక్రమం సందర్భంగా రామాలయంలో ప్రతిరోజు నిత్య హోమాలు, వివిధ రకాల కైంకర్యాలు స్వామివారికి జరుగుతున్నాయని ..ఈ సందర్భంగా 29వ తేదీన ప్రజలందరూ కూడా గరుడ,హనుమ మూర్తులకు స్వయంగా క్షీరాభిషేకం చేసుకునే భాగ్యం కలుగుతుందని.. ప్రజలందరూ కూడా ఇంతటి మహత్తర కార్యక్రమంలో పాల్గొని ఆ సీతారామచంద్రస్వామి వార్ల ఆశీస్సులు పొందగలరని ఆకాంక్షించారు.



# పండుగాడి జర్నీకి 20 ఏళ్లు

తెలుగు చలనచిత్ర చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖించి, బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ సృష్టించిన 'పోకిరి' చిత్రం సరిగ్గా 20 వసంతాలను పూర్తి చేసుకుంది. సరిగ్గా రెండు దశాబ్దాల క్రితం ఇదే రోజున 2006 ఏప్రిల్ 28న విడుదలైన ఈ సినిమా, అప్పటి వరకు ఉన్న తెలుగు సినిమా బాక్సాఫీస్ లెక్కలను పూర్తిగా మార్చివేసింది. ఈ చిత్రం సూపర్ స్టార్ మహేష్ బాబును మాస్ ప్రేక్షకులకు అత్యంత చేరువ చేయడమే కాకుండా, ఆయనను తిరుగులేని పవర్‌హౌస్‌గా నిలబెట్టింది. డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ మార్క్ మేకింగ్, పదునైన సంభాషణలు మరియు మహేష్ బాబు అల్ట్రా మోడ్రన్ లుక్ కలిసి వెండితెరపై ఒక మ్యాజిక్ చేశాయి. దాదాపు రూ.12 కోట్ల పరిమిత బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం, ఏకంగా రూ.66 కోట్లకు పైగా వసూళ్లను సాధించి అప్పట్లో 'ఇండస్ట్రీ హిట్'గా రికార్డు సృష్టించింది. కేవలం వసూళ్ల పరంగానే కాకుండా, సాంకేతికంగానూ ఈ చిత్రం సరికొత్త ప్రమాణాలను నెలకొల్పింది బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ప్రతి థియేటర్లో వైబ్రేషన్స్ పుట్టించాయి. హీరోయిన్ ఇలియానాకు ఈ సినిమా ఓవర్ నైట్ స్టార్‌డమ్ తీసుకురాగా, విలన్‌గా ప్రకాష్ రాజ్ నటన సినిమాకు ప్రాణం పోసింది.



# లుక్ టెస్ట్ పూర్తయ్యింది

## చిరు -బాబీ కాంబినేషన్‌లో మూవీ

అగ్ర కథానాయకుడు చిరంజీవి ఫుల్ జోష్‌లో ఉన్నారు. వరుస చిత్రాలతో అలరించేందుకు సిద్ధమవుతోన్న ఆయన తాజాగా కొత్త ప్రాజెక్ట్‌కు సంబంధించిన లుక్ టెస్ట్‌ను పూర్తి చేశారు. బాబీ దర్శకత్వంలో చిరంజీవి హీరోగా రెండో సినిమా రానున్న విషయం తెలిసిందే. మెగా 158గా ఇది ప్రచారంలో ఉంది. ఈ సినిమా అప్‌డేట్‌ను దర్శకుడు పంచుకున్నారు. ఈ రోజు లుక్‌టెస్ట్ పూర్తయిందని..త్వరలోనే షూటింగ్ ప్రారంభించేం దుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. చిరు ఫొటోషూట్‌కు సంబంధించిన ఫొటోను షేర్ చేస్తూ 'హింసకు ముందు నిశ్శబ్దం' అనే క్యాప్షన్ రాశారు. దీంతో భారీ స్థాయి యాక్షన్ చిత్రంగా ఇది రానున్నట్లు తెలుస్తోంది. చిరంజీవి - బాబీ కాంబినేషన్‌లో గతంలో 'వాల్తేరు వీరయ్య' రూపొందింది. 2023లో వచ్చిన ఈ చిత్రం మంచి ఆదరణను సొంతం చేసుకోవడంతో వీరి రెండో సినిమాపై అంచనాలు నెలకొన్నాయి. ఈ ఏడాది 'మన శంకర వరప్రసాద్ గారు'తో హిట్ అందుకున్న చిరంజీవి మూడు సినిమాలతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'విశ్వంభర' ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సోషియో ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్‌తో పాటు శ్రీకాంత్ ఓదెల చిత్రం లైనప్‌లో ఉంది.



**మెగా 158.వ సినిమాకు సంభందించి కే.వి.ఎన్.ప్రొడక్షన్స్ వారికి కొన్ని సమస్యలు ఎదురైనట్లు సమాచారం. దాంతో మూవీ టీం కొత్త నిర్మాత కోసం వెతుకుతోంది**



# బాలయ్య బిజీ

కొరటాల శివతో తదుపరి మూవీ అంటూ ప్రచారంనందమూరి బాలకృష్ణ మాత్రం తన రూటే సెపరేటు అంటూ పయనిస్తున్నారు. ప్రస్తుతం ఆయన వయసు 66 సంవత్సరాలు. అయినా ఓ వైపు నటునిగా బిజీగా ఉన్నారు. మరోవైపు హిందూపురం ఎమ్మెల్యేగా తన నియోజకవర్గ అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారు. అలాగే తన తల్లి పేరిట నెలకొన్న బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్ గానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇంత బిజీగా ఉన్నా ఈ సారి సినిమాల సంఖ్య పెంచాలని యోచిస్తున్నారు బాలయ్య. అందుకు తగ్గట్టుగానే పలువురు దర్శకులు, నిర్మాతలు ఆయనతో సినిమాలు తీయడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఓ సినిమా అయిన తరువాత మరో చిత్రాన్ని లైన్ లో పెడతారు ఎవరైనా. అయితే బాలయ్య ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ యాక్షన్ ఎంటర్ టైనర్ చేస్తున్నారు.ఆ సినిమా ఓ వైపు షూటింగ్ జరుపుకుంటూ ఉండగానే మరో చిత్రాన్ని లైన్ లో పెట్టనున్నారట బాలయ్య. ఈ మధ్యే బాలకృష్ణకు డైరెక్టర్ కొరటాల శివ ఓ సబ్జెక్ట్ వినిపించారు. ఆ స్జబెక్ట్ బాలయ్యకు ఎంతగానో నచ్చిందని, త్వరలోనే షూటింగ్ మొదలు కానుందనీ సమాచారం. ప్రస్తుతం బాలయ్య హీరోగా గోపీచంద్ మలినేని రూపొందించే చిత్రాన్ని సంక్రాంతికి రిలీజ్ చేసే ప్రయత్నంలో ఉన్నారు. వెంకట సతీశ్ కిలారు ఈ సినిమాను నిర్మిస్తున్నారు.. ఇక బాలయ్యతో కొరటాల శివ రూపొందించే చిత్రానికి సాహు గారపాటి, మిక్కిలినేని సుధాకర్ నిర్మాతలుగా వ్యవహరించనున్నారు. సమాంతరంగా ఈ రెండు చిత్రాల షూటింగ్ జరపనున్నారు. వేసవి పూర్తి కాగానే ఈ రెండు చిత్రాల కోసం డేట్స్ కేటాయించారు బాలకృష్ణ.






# మా ఇంటి బంగారం ప్రమోషన్స్ఇంకా మొదలు పెట్టని నటి

ఈ మధ్య కాలంలో ప్రేక్షకులను మెప్పించడం చాలా కష్టంగా మారింది. ఒకప్పుడు స్టార్ హీరో, స్టార్ హీరోయిన్ సినిమా వస్తోంది అంటే చాలు.. అది ఎలా ఉన్నా కూడా ఫ్యాన్స్ హిట్ చేసేవారు. కానీ, ఇప్పటి జనరేషన్ అలా కాదు. ఎంత పెద్ద స్టార్ అయినా సరే కంటెంట్ ఉంటేనే హిట్ చేస్తున్నారు. కంటెంట్ తో పాటు ప్రమోషన్స్ ని కూడా లెక్కలోకి తీసుకుంటున్నారు. అందుకే ఈ మధ్య స్టార్ హీరోలు సైతం సరికొత్తగా ప్రచారాలు చేస్తూ తమ సినిమాను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. అయితే తాజాగా స్టార్ హీరోయిన్ సమంత మాత్రం తన సినిమాను ప్రజల్లోకి తీసుకెళ్ళలేకపోయారు అని టాక్ నడుస్తోంది. టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత నటిస్తోన్న తాజా చిత్రం మా ఇంటి బంగారం. నందినిరెడ్డి దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రాన్ని సామ్ భర్త రాజ్ నిడిమోరు నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మే 15 న ఈ చిత్రం రిలీజ్ కు సిద్ధమవుతోంది. రిలీజ్ ఇంకా పట్టుమని 15 రోజులు కూడా లేదు.. కానీ, ఇప్పటివరకు ఈ సినిమా ప్రమోషన్స్ మొదలుపెట్టలేదు. ఒకప్పుడు సామ్ సినిమా రిలీజ్ అంటే ఆ బజ్ వేరే లెవెల్ లో ఉండేది. కానీ, ఇప్పుడు అలా లేదు. రాజ్ నిడిమోరుతో పెళ్ళి తరువాత సామ్ ఒకపక్క నిర్మాతగా..ఓ బేబీ లాంటి హిట్ తరువాత సామ్-నందినిరెడ్డి కాంబోలోవస్తోన్న చిత్రం కావడంతో ఓ రేంజ్ లో బజ్ ఉంటుంది అనుకున్నారు.

# మైఖేల్ మూవీ వసూళ్ల సునామి



దివంగత పాప్ స్టార్ మైఖేల్ జాక్సన్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ప్రతిష్టాత్మక బయోపిక్ 'మైఖేల్' బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తోంది. విడుదలైన అతి తక్కువ కాలంలోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రికార్డులను తిరగరాస్తూ అంతర్జాతీయ స్థాయిలో సెన్సేషన్ సృష్టిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా దాదాపు రూ.2000 కోట్లు మిలియన్ల మార్కుకు చేరువలో ఉండగా, భారత మార్కెట్‌లోనూ మైఖేల్ జాక్సన్‌కు ఉన్న తిరుగులేని క్రేజ్‌ను చాటుతూ రూ.20 కోట్ల భారీ వసూళ్లను సాధించింది. కింగ్ ఆఫ్ పాప్ మ్యూజిక్, ఐకానిక్ డ్యాన్స్ మూమెంట్స్ మరియు ఆయన జీవితంలోని లోతైన సంఘర్షణలను దర్శకుడు ఆంటోనీ ఫుక్వా వెండితెరపై అద్భుతంగా ఆవిష్కరించడంతో అంతర్జాతీయ ప్రేక్షకులతో పాటు భారతీయ ప్రేక్షకులు కూడా ఈ చిత్రానికి బ్రహ్మరథం పడుతున్నారు. ముఖ్యంగా మైఖేల్ జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ పాత్రలో ఒదిగిపోయిన తీరుపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఆయన బాడీ లాంగ్వేజ్ మరియు డ్యాన్స్ విన్యాసాలు చూస్తుంటే సాక్షాత్తు మైఖేల్ జాక్సనే మళ్లీ తిరిగి వచ్చారా అన్నట్లుగా ఉందని విమర్శకులు సైతం కొనియాడుతున్నారు.